## అధ్యాయము 14

# కుష్ఠురోగము యొక్క అపవిత్రత (కొనసాగింపు)

"కుష్ఠు"[1] లేవీయకాండము యొక్క కొనసాగింపు అంశముగా ఉంది. అధ్యాయములో చర్చించబడిన అంశమును అధ్యాయము 14 ముగుస్తుంది. కుష్ఠుగా ఎవరిని పరిగణించాలి మరియు అపవిత్రముగా ఎంచాలి అనే విషయమును మునుపు ఇవ్వబడిన నియమాలు స్పష్టం చేసాయి మరియు కుష్ఠుగా ఉన్నవారు ఏ విధమైన పర్యవసానములను ఎదుర్కోనాలి అను విషయములను కూడా స్పష్టం చేస్తాయి. ఈ తీవ్రమైన రోగము దాని యొక్క బాధితులను దేవుని పరిశుద్ధప్రజల నుండి వేరుగా నివసింపజేసెను.

కుష్ఠువ్యాధిని ఎలా స్వస్థపరచాలి అని అధ్యాయము 13లోగాని లేదా 14లోగాని చెప్పబడలేదు. కుష్ఠువ్యాధిని ఎలా కనుగోనాలి మరియు నిర్వచించాలి, దేనికైనా లేదా ఎవరికైన కుష్ఠు ఉంటే ఏమి చేయాలి, కుష్ఠు తగ్గిన తరువాత ఏమి చేయాలి అను వాటిని గూర్చి మాత్రమే రెండు (అధ్యాయములు) చెప్తాయి. Ronald E. Clements చెప్పెను,

> ఇక్కడ ఇవ్వబడిన [14:1-32] ఆచారాత్మక నియమాలు, బాధింపబడుచున్న వ్యక్తి *స్వస్థపడ్డాడు* లేదా *శుద్ధిచేయబడెను* అని ప్రకటించిన తరువాత చేయాలి మరియు ఈ స్వస్థతను రక్షించుకోడానికి కాదు. ఈ అధ్యాయములు చూపించినంతవరకు (13-15), స్వస్థతకు సంబంధించి ప్రత్యేకమైన సూచనలు ఇవ్వబడలేదు.[2]

కుష్ఠు తగ్గిన తరువాత ఏమి చేయాలి? మునుపు కుష్ఠుగా, అపవిత్రముగా ఉన్నవాడు సమాజములో ఎలా చేరుతాడు? ఈ అధ్యాయము ఆ ప్రశ్నకు సమాధానం ఇస్తుంది.

అదనముగా, వస్త్రములో కుష్ఠము కనిపించినప్పుడు ఏమి చేయబడాలో మునుపు అధ్యాయము హెచ్చరికలను ఇచ్చినట్లుగా, కనాను దేశములో ఇశ్రాయేలీయులు నివసించు యింటిలో కుష్ఠువ్యాధి ఉన్నప్పుడు ఏమి చేయాలో ఈ అధ్యాయము చర్చిస్తుంది.

# మునుపు కుష్ఠువ్యాధిగలవాడు శుద్ధీకరణ పొందు ప్రక్రియ (14:1-32)

## కోరదగిన ఆచారములు (14:1-9)

**1మరియు యెహోవా మోషేకు ఈలాగు సెల విచ్చెను 2కుష్ఠరోగి పవిత్రుడని
నిర్ణయించిన దినమున వానిగూర్చిన విధి యేదనగా, యాజకుని యొద్దకు వానిని
తీసికొని రావలెను. 3యాజకుడు పాళెము వెలుపలికి పోవలెను. యాజకుడు వానిని
చూచినప్పుడు కుష్ఠుపొడ బాగుపడి కుష్ఠరోగిని విడిచిన యెడల 4యాజకుడు పవి త్రత
పొంద గోరువాని కొరకు సజీవమైన రెండు పవిత్ర పక్షులను దేవదారు కఱ్ఱను
రక్తవర్ణముగల నూలును హిస్సో పును తెమ్మని ఆజ్ఞాపింపవలెను. 5అప్పుడు
యాజకుడు పారు నీటిపైని మంటిపాత్రలో ఆ పక్షులలో ఒకదానిని చంప నాజ్ఞాపించి
6సజీవమైన పక్షిని ఆ దేవదారు కఱ్ఱను రక్తవర్ణముగల నూలును హిస్సోపును తీసికొని
పారు నీటి పైని చంపిన పక్షిరక్తములో వాటిని సజీవమైన పక్షిని ముంచి 7కుష్ఠు
విషయములో పవిత్రత పొందగోరు వాని మీద ఏడుమారులు ప్రోక్షించి వాడు పవిత్రుడని
నిర్ణ యించి సజీవమైన పక్షి ఎగిరిపోవునట్లు దానిని వదిలివేయవలెను. 8అప్పుడు
పవిత్రత పొందగోరు వాడు తన బట్టలు ఉదుకుకొని తన రోమమంతటిని క్షౌరము చేసికొని
నీళ్లతో స్నానముచేసి పవిత్రుడగును. తరువాత వాడు పాళెములోనికి వచ్చి తన
గుడారము వెలుపల ఏడు దినములు నివసింపవలెను. 9ఏడవనాడు తన రోమమంతటిని
తన తలను తన గడ్డమును తన కనుబొమలను క్షౌరము చేసికొనవలెను. తన రోమ
మంతటిని క్షౌరము చేసికొని బట్టలు ఉదుకుకొని యొడలు నీళ్లతో కడుగుకొని
పవిత్రుడగును.**

అధ్యాయము 14 ప్రారంభములో, అపవిత్రముగా ఉన్న కుష్ఠురోగి స్వస్థపడిన పిమ్మట అతడు పవిత్రముగా ఎలా అవుతాడో ఇది ప్రత్యక్షపరుస్తుంది.

**వచనము 1.** క్రింది ఇవ్వబడిన సమాచారమును పరిగణిస్తూ ఈ విభాగము ప్రారంభమగుతుంది: మరల **యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను.** అందువలన, ఈ నియమాలు తక్షణమే మోషే నుండి వచ్చాయి కాని అవి వాస్తవానికి దేవుని నుండి వచ్చినవి.

**వచనములు 2, 3.** అప్పుడు చట్టము యొక్క విషయము ప్రకటించబడెను: **కుష్ఠురోగి పవిత్రుడని నిర్ణయించిన దినమున** - లేదా కుష్ఠురోగి తన అపవిత్ర పరిస్థితి నుండి శుద్ధి చేయబడిన దినము తరువాత అన్వయించబడవలసిన నియమములు. చర్చించబడిన లేదా చర్చించబడబోవుచున్న అంశమును గూర్చి రచయిత తరచు ప్రకటించుచున్నాడు గనుక లేవీయకాండములోని ఈ భాగములోని నియమములు పాటించుటకు సులభమే (చూడండి, ఉదాహరణకు, 14:54-57).

కుష్ఠురోగి పరిస్థితిని **యాజకుడి** పరిగణలోకి తీసుకువచ్చుటతో పునఃస్థాపన ప్రక్రియ మొదలౌతుంది. ఒకడిని అపవిత్రముగా ప్రకటించు వ్యక్తి యాజకునదైనట్లుగా, ఆ కుష్ఠురోగిని మరల పవిత్రముగా ప్రకటించే అధికారము కూడా అతనిదే. కుష్ఠురోగి పాళెముములో ప్రవేశించకూడదు గనుక యాజకుడు ఆ పరిస్థితిని పాలెముములో

చర్చించకూడదు. కుష్ఠువాడిని చూచి తీర్పును అందజేయుటకు యాజకుడు **పాళెము వెలుపలికి పోవలెను.**

పాళెము వెలుపల, **యాజకుడు కుష్ఠురోగిని** పరీక్షించాలి. అనుమానం లేకుండా, అధ్యాయము 13లో ఇవ్వబడిన నియమాలను అతడు ఉపయోగించాలి, అతనిని కుష్ఠువ్యాధిగా పరిగణించిన లక్షణములు అతనిలో ఇంకా ఉన్నవి అనిన విషయమును పరీక్షించాలి. ఈ లక్షణములలో ఒకదానిని కూడా అతడు కనుగొనకపోయిన యెడల, అది **కుష్ఠుపొడ బాగుపడినదని** రుజువు.

**వచనములు 4-7.** అప్పుడు **యాజకుడు** శుద్ధీకరణ మొదలుపెట్టడానికి **ఆజ్ఞను ఇవ్వాలి.** కుష్ఠురోగి యొక్క శుద్ధీకరణ ఆచారణ పద్ధతిలో మూడు మెట్లు ఉన్నాయి.

*మొదటి మెట్టు. శుద్ధీకరణ ఆచారములో రెండు పక్షులను ఉపయోగించాలి.* మొదటి మెట్టులో పాపము ఏ విధముగా తీసివేయబడుతుందో అదే విధముగా కుష్ఠురోగము కూడా బాగుచేయబడుతుందని తెలియజేస్తుంది.[3] ఆచారమునకు కావలసినవి **సజీవమైన రెండు పవిత్ర పక్షులను** (గువ్వలు లేదా పావురములు), **దేవదారు కఱ్ఱను రక్తవర్ణముగల నూలు**[4], మరియు **హిస్సోపు** (14:4). **పారు నీటిపైని మంటిపాత్రలో**[5] ఆ పక్షులలో ఒకదానిని చంపవలెను, ఆ పక్షి రక్తము నీటితో కలసి పాత్రలో పడునట్లు చంపవలెను (14:5). తదుపరి, ఇతర సామగ్రిలు, **సజీవ పక్షితో సహా, చంపినా పక్షి రక్తములో వాటిని ముంచవలెను** (14:6). **కుష్ఠు విషయములో పవిత్రత పొందగోరు** వ్యక్తి మీద ఆ రక్తమును **ఏడుమారులు** ప్రోక్షింపవలెను. బహుశా, దేవదారు కఱ్ఱ, రక్తవర్ణముగల నూలు, మరియు హిస్సోపు కూడా ప్రోక్షించు ప్రక్రియలో పాలుపొందినట్లుగా ఉన్నాయి. ఆ తదుపరి, యాజకుడు మునుపు కుష్ఠుగా ఉన్న వ్యక్తిని **పవిత్రుడని నిర్ణయించి, సజీవ పక్షి యెగిరిపోవునట్లు దానిని వదిలివేయవలెను** (14:7).

ఈ దైవప్రేరేపణ కలిగిన రచయిత ఈ ఆచారమును వివరించలేదు, కాని పాపమునకు ప్రాయశ్చిత్తముగా ప్రోక్షించబడిన రక్తమును ఉపయోగించినట్లు, చంపబడిన పక్షి యొక్క ప్రోక్షించబడిన రక్తము కుష్ఠువ్యాధి నుండి వ్యక్తిని పవిత్రపరచినట్లు సూచిస్తుంది. స్వేచ్ఛగా ఉన్న పక్షి, ఆ వ్యక్తి ఇంక కుష్ఠువ్యాధి బంధీలో లేడు, కాని అతడు వెళ్లాలనుకొనిన చోటకి వెళ్లవచ్చునని సూచిస్తుంది.[6] మరొక ఆలోచన ఏమనగా, చంపబడిన పక్షి వ్యక్తి శుద్ధీకరించబడుటకు ఆయన మీద మరియు సజీవ పక్షిమీద ప్రోక్షించబడుట వలన, "ఆచారాత్మక మలినము వ్యక్తి నుండి సజీవ పక్షిలోకి చంపబడిన పక్షి రక్తము ద్వార మారుతుంది, మరియు సజీవ పక్షి మలినమును ఉపక్షలోకి తీసుకువెళ్తుంది."[7]

**వచనము 8.** *రెండవ మెట్టు: ఉదుకుకొనుట, క్షౌరము చేసికొనుట, మరియు పాళెములోకి ప్రవేశించుట, కాని ఏడు రోజులు వారి గృహముల వెలుపల ఉండాలి.* రెండవ ప్రక్రియ పద్ధతిలో, కుష్ఠువ్యాధితో బాధపడుచున్న వ్యక్తి బాధపడుచున్న సమయములో తాను చేయలేని పనులను ఇప్పుడు అతడు చేయవచ్చును. అతడు తన **బట్టలను ఉదుకుకొని, తన రోమమంతటిని క్షౌరము చేసికొని**, మరియు **నీళ్లతో స్నానము చేయవలెను.** అప్పుడు, శరీరకముగా మరియు ఆచరణపరంగా **పవిత్రముగ** ఉండినప్పుడు, అతడు **పాళెములోకి ప్రవేశించుటకు** అతని పొందును. అయితే, వేరుగా

ఉంచబడిన అతని దినములు పూర్తిగా అయిపోవు. అతడు పాళెములో ఉన్నప్పుడు, **అతడు గుడారము వెలుపల ఏడు దినములు నివసింపవలెను.** ఎందుకు? వాక్యభాగములో చెప్పబడలేదు. ఒక వ్యక్తి నిజముగా కుష్ఠరోగము కలిగియున్నదా లేదా అని నిర్ణయించుటకు ఏడు దినములు వేరుగా ఉండడం అవసరం. బహుశా ఈ ఏడు దినములు బాగుపడిన కుష్ఠువ్యాధి గలవాడు నిజముగా వ్యాధి నుండి విడుదలపొందాడు మరియు తన గుడారమును కలుషితపరచడు అని నిర్ధారించుటకు చివరి రక్షణగా ఉండవచ్చు. ఏ విధముచేతనైన, ఈ ఏడు దినముల సమయములో అతడు పవిత్రుడు - కాని పరిపూర్ణంగా పవిత్రుడు కాడు.

**వచనము 9.** *మూడవ మెట్టు. క్షౌరము మరియు ఉదుకుట.* **ఏడవ రోజు** పవిత్రతకు తుది నిర్ణయము మూడవ మెట్టు. ఆ దినమున, శుద్ధి చేయబడిన కుష్ఠురోగి **తన రోమ మంతటిని క్షౌరము చేసికొని బట్టలు ఉదుకుకొని యెడలు[8] నీళ్లతో కడుగుకొనాలి.** అప్పుడు అతడు **పవిత్రుడు.** ఆ సమయములో, కుష్ఠురోగి కడుగబడినట్లు, మరియు అతని శుద్ధీకరణ ప్రజలకు తెలుస్తుంది!

ఈ ప్రక్రియ కుష్ఠురోగిని పవిత్రపరచదు; కాని అతని పరిశుభ్రతను అది పరిగనిస్తుంది లేదా ధృవపరుస్తుంది. ఈ శుద్ధీకరణలు డ్రైవింగ్ లైసెన్స్ జారీపరచుటతో పోల్చబడుతుంది. అధికారుల నుండి డ్రైవింగ్ లైసెన్స్ పొందినంత మాత్రాన అది ఒక వ్యక్తిని వాహనము నడుపునట్లు చేయలేదు. అతడు నడపడం మరొకచోట నేర్చుకొంటాడు. బదులుగా, డ్రైవింగ్ పరీక్షలో ఉత్తీర్ణమగుట అనేది అతడు నడపగలడు అని చూపిస్తుంది మరియు అతడు నడపడానికి అర్హుడు అని లైసెన్స్ చూపిస్తుంది. అదే విధముగా, ఈ ఆచారాలు కుష్ఠురోగిని బాగుచేయలేవు; అతడు శుద్ధుడు అని మాత్రమే అవి నిశ్చయిస్తాయి. R. K. Harrison ఈ విధముగా చెప్పాడు: "ఆచారము అనేది పూర్వము రోగముతో ఉన్న వ్యక్తి పొందిన శుద్ధీకరణను సురక్షితంగా ఉంచి, మునుపు రోగముతో ఉన్నవాడు ఇప్పుడు ఆచారప్రకారం పవిత్రుడు అని బహిరంగంగా చెప్పుటకు ఉద్దేశించినదికాదు."[9]

శుద్ధీకరణకు సంబంధించిన హక్కులన్నితో సహా శుద్ధీకరణ పొందిన కుష్ఠురోగి పరిపూర్ణంగా పవిత్రుడు అని చెప్పుటకు ముందు ఒక అదనపు మెట్టు మిగిలిపోయి ఉంది: బలులు అర్పించబడాలి. అనుసరించబడిన "అర్పణ సేవ" అనేది "ఒక వ్యక్తి యొక్క మలినమును ఆలయములో నుండి తొలగించి భారమును తగ్గించి మరియు దేవునికి కృతజ్ఞతలు తెలుపుటకు జరుపబడెను."[10]

## కోరదగిన బలులు (14:10-20)

**[10]ఎనిమిదవ నాడు వాడు నిర్దోషమైన రెండు మగ గొఱ్ఱపిల్లలను నిర్దోషమైన యేడాది ఆడు గొఱ్ఱపిల్లను నైవేద్యమునకై నూనె కలిసిన మూడు పదియవ వంతుల గోధుమపిండిని ఒక అర్ధసేరు నూనెను తీసికొనిరావలెను. [11]పవిత్రపరచు యాజకుడు పవిత్రత పొందగోరు మనుష్యుని వాటితో ప్రత్యక్షపు గుడారముయొక్క ద్వారమున యెహోవా సన్నిధికి తీసికొనిరావలెను. [12]అప్పుడు యాజకుడు ఒక మగ గొఱ్ఱపిల్లను అర్ధసేరు నూనెను తీసికొని అపరాధ పరిహారార్థబలిగా వాటిని దగ్గరకు తెచ్చి**

**అల్లాడింపబడు అర్పణముగా యెహోవా సన్నిధిని వాటిని అల్లాడింప వలెను. [13]అతడు పాపపరి హారార్థబలి పశువును దహన బలిపశువును వధించు పరిశుద్ధస్థలములో ఆ గొఱ్ఱెపిల్లను వధింపవలెను. పాప పరిహారార్థమైనదానివలె అపరాధపరి హారార్థ మైనదియు యాజకునిదగును; అది అతిపరిశుద్ధము. [14]అప్పుడు యాజకుడు అపరాధ పరిహారార్థమైనదాని రక్తములో కొంచెము తీసి పవిత్రత పొందగోరువాని కుడిచెవి కొనమీదను, వాని కుడిచేతి బొటనవ్రేలిమీదను, వాని కుడికాలి బొటనవ్రేలిమీదను, దానిని చమరవలెను. [15]మరియు యాజకుడు అర్ధసేరు నూనెలో కొంచెము తీసి తన యెడమ అరచేతిలో పోసికొనవలెను. [16]అప్పుడు యాజ కుడు తన యెడమ అరచేతిలోనున్న నూనెలో తన కుడిచేతి వ్రేలు ముంచి యెహోవా సన్నిధిని ఏడుమారులు తన వ్రేలితో ఆ నూనెలో కొంచెము ప్రోక్షింపవలెను. [17]యాజకుడు తన అరచేతిలోనున్న కొదువ నూనెలో కొంచెము తీసికొని పవిత్రత పొందగోరు వాని కుడిచెవి కొనమీదను, వాని కుడిచేతి బొటనవ్రేలిమీదను, వాని కుడికాలి బొటనవ్రేలిమీదను ఉన్న అపరాధపరిహారార్థ బలిపశువుయొక్క రక్తముమీద చమరవలెను. [18]అప్పుడు యాజకుడు తన అరచేతిలోనున్న కొదువ నూనెను పవిత్రత పొంద గోరువాని తలమీద చమరవలెను. అట్లు యాజ కుడు యెహోవా సన్నిధి వాని నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయవలెను. [19]అప్పుడు యాజకుడు పాపపరిహారార్థబలి అర్పించి అపవిత్రత పోగొట్టుకొని పవిత్రత పొందగోరు వాని నిమిత్తము ప్రాయశ్చిత్తము చేసిన తరువాత వాడు దహనబలిపశువును వధింపవలెను. [20]యాజకుడు దహనబలి ద్రవ్యమును నైవేద్యమును బలిపీఠముమీద అర్పింపవలెను. అట్లు యాజకుడు వాని నిమిత్తము ప్రాయశ్చిత్తముచేయగా వాడు పవిత్రుడగును.**

మునుపు కుష్ఠుగా ఉన్నవాడు శుద్ధి చేయబడిన తరువాత కూడా ఆయన చేయవలసినవి ఇంకా ఇన్నవి. మాట్లాడే పద్ధతిలో, అతడు యెహోవాతో తన సమస్యను పరిష్కరించుకోవాలి. అతడు బలులను అర్పించవలసిన అవసరం ఉంది. వాస్తవానికి, శుద్ధీకరించబడిన వ్యక్తి దేవునికి మూడు అర్పణలు చెల్లించాలి. వీటిలో లేవీయకాండము మొదటి అధ్యాయములలో చర్చించబడిన అర్పణలు కూడా ఉన్నాయి: అతడు అపరాధ పరిహారార్థబలిని, పాప పరిహారార్థబలిని మరియు ధాన్యనైవేద్యముతో కూడిన దహన బలిని అర్పించవలెను.

**వచనము 10.** శుద్ధీకరణ పొందిన కుష్ఠువ్యాధి గలవాడు అర్పించవలసిన బలులు ఈ జాబితాతో మొదలౌతాయి: **రెండు మగ గొఱ్ఱెపిల్లలను నిర్దోషమైన యేడాది ఆడు గొఱ్ఱెపిల్లను నైవేద్యమునకై నూనె కలిసిన మూడు పదియవ వంతుల గోధుమపిండిని** మరియు **ఒక అర్ధసేరు నూనెను తీసికొనిరావలెను.** ఒక ఏపా అనగా "అమెరికాలోని బుషెల్ కు మూడింతలుగాను ఒక ద్రవ్య *బాత్* కు సమానముగాను ఉంటుంది." ఒక లాగ్ అంటే "హెబ్రీయుల యొక్క అత్యంత చిన్న కొలత, అనగా ఒక పింట్ లోని మూడవ వంతు."[11]

శుద్ధీకరించబడిన కుష్ఠువ్యాధి గలావాడు అర్పించవలసిన మూడు అర్పణలను గూర్చి దేవుడు వివరించెను. మిగతా రెండు అర్పణలైన పాప పరిహారార్థ అర్పణ మరియు

దహన బలి అర్పణ (14:19, 20) కంటే ఎక్కువ వివరణ మొదటి అర్పణయైన అపరాధ పరిహారార్థబలికి (14:11-18) ఇయ్యబడెను.

**వచనములు 11-13.** *అపరాధ పరిహారార్థబలి.* బలి మొదలు పెట్టుటకు, కుష్ఠువ్యాధి గలవాడిని **అపవిత్రుడిగా** నిర్ణయించిన **యాజకుడు వాటితో పాటు -** అర్పించబడాలి అను మునుపు వచనములలోచెప్పబడిన జంతువులను ప్రత్యక్షగుడారము యెదుటకు తీసుకొనిరావలెను. ఆయన వాటిని **యెహోవా సన్నిధిని** తీసుకొనిరావలెను, అర్పించవలసిన పద్ధతిలో తేడా ఏమియు లేదని చెప్పబడినట్లుగా, "యెహోవా, నీ శరణు వేడుకొనువారు ఇక్కడ ఉన్నారు."

**యాజకుడు అల్లాడింపబడు అర్పణముగా ఒక మగ గొఱ్ఱెపిల్లను నూనెను సహా** అర్పించవలెను. దీనిని పైకి అల్లాడింపజేస్తూ దేవునికి అర్పణగా అతడు అర్పించవలెను. **పాపపరిహారార్థ అర్పణ** మరియు **దహనబలుల అర్పణ** అర్పించబడు **స్థానములో గొర్రెపిల్లను** వధించాలి. ఇది బహుశా ప్రత్యక్ష గుడారము స్థలము. ఒక వివరణ యేమని చెప్తుందంటే **పాపరాధ పరిహారార్థబలివలే, అపరాధ పరిహారార్థ అర్పణ యాజకునికి చెందినదే** ఎందుకనగా **అది అతి పరిశుద్ధము.** ప్రత్యక్షగుడారమను ప్రదేశములో "అతి పరిశుద్ధ" స్థలములో యాజకులు వధింపబడిన మాంసము తినే స్థలములో తిను మాంసములో కొంచెము తీసుకొన్నారనుటకు ఇది బహుశ నిశ్చయతగా ఉంది.

**వచనము 14. యాజకుడు** అపరాధపరిహారార్థమైనదాని **రక్తములో కొంచెము తీసి** పవిత్రత పొందగోరువాని **కుడిచెవి కొనమీదను, వాని కుడిచేతి బొటనవ్రేలిమీదను, వాని కుడికాలి బొటనవ్రేలిమీదను**, దానిని చమరవలెను. శరీరములోని మూడు అవయవములపై చమరడము అనేది వ్యక్తి యొక్క పరిపూర్ణ శుద్ధీకరణను సూచిస్తుంది. అహరోను మరియు అతని కుమారులు యాజకులుగా చేయబడిన ప్రతిష్ఠిత వేడుకలో జరిగిన ఆచారమునకు ఇది సారుప్యంగా ఉంది (8:23, 24).

**వచనములు 15-18.** తదుపరి, రక్తముతో సహా **నూనెను** కూడా కలపాలి, మరియు అదే విధముగా రక్తము కూడా ఉపయోగించవలెను. దానిని **ఏడు మారులు యెహోవా యెదుట సన్నిధిని ప్రోక్షింపవలెను** (14:15, 16), తదుపరి వ్యక్తి శుద్ధీకరించబడుటకు **కుడిచెవి కొనమీదను, వాని కుడిచేతి బొటనవ్రేలిమీదను, వాని కుడికాలి బొటనవ్రేలిమీదను** చమరాలి. వాస్తవానికి, **నూనెను అపరాధ పరిహారార్థబలిపశువు యొక్క రక్తము** మీద చమరవలెను (14:17). **నూనెను** చమిరిన తరువాత, దానిని **పవిత్రత పొందగోరువాడి తలమీద చమరవలెను.** ఈ విధముగా, **యాజకుడు యెహోవా ఎదుట** శుద్ధీకరించబడిన కుష్ఠువ్యాధి గలవాడికి **ప్రాయశ్చిత్తము** చేయవలెను (14:18).

ఈ సందర్భములో నూనె ప్రాముఖ్యత స్పష్టముగా లేదు. బైబిల్లో, దేవుని సేవించుటకు ప్రత్యేకమైన రీతిలో పిలువబడిన ప్రజలను (ప్రవక్తలను, యాజకులను మరియు రాజులను) అభిషేకించుటకు ఉపయోగించబడెను. అభిషేకించబడిన వాని యెడల ప్రత్యేల శ్రద్ధను చూపించు వ్యక్తికి కూడా ఇదే పద్ధతి (కీర్తనలు 23:5 చూడండి). బహుశా శుద్ధీకరించబడిన కుష్ఠువ్యాధి గలవానిని నూనెతో అభిషేకించుటనేది అతడు దేవుని దయ నొందినవాడు అని సూచిస్తుంది.

**వచనములు 19, 20.** *పాపపరిహారార్థబలి.* శుద్ధీకరించబడిన కుష్ఠువ్యాధిగలవాడి తరపున అపరాధ పరిహారార్థఅర్పణను అర్పించిన తరువాత, యాజకుడు **పాప**

**పరిహారార్థ అర్పణగా** దహన బలి పశువును అర్పించవలెను. తరువాత, ఇది **పవిత్రత పొందగోరు వాని నిమిత్తము ప్రాయశ్చిత్తము.**

*దహనబలి మరియు ధాన్య నైవేద్యము.* చివరకు, **ధాన్య నైవేద్యముతో** పాటుగా **దహన బలి అర్పణగా** యాజకుడు మరొక మగ గొర్రెపిల్లను అర్పించవలెను. తరువాత అర్పణలో గోధుమ పిండి కూడా ఉంటుంది; అది దహన బలితో పాటుగా అది కూడా అగ్నిలో కాల్చివేయబడుతుంది. ఈ వచనములలో, మూడవ సారిగా, పవిత్రత పొందిన కుష్ఠువ్యాధిగలవాడికి ఈ అర్పణలు **ప్రాయశ్చిత్తముగా** ఉంటాయి (14:18, 19, 20). అప్పుడు సందేశము ముగించబడుతుంది: **అతడు పవిత్రుడగును.** శుద్ధీకరణ యొక్క చివరి ప్రకటన, బాధిత వ్యక్తి నుండి రోగము నయమవుతుందని మాత్రమే సూచించుట కాదు గాని ప్రత్యక్ష గుడారములో అతని పాలుపంపులను మరల పొందుకొనెనని కూడా తెలియజేస్తుంది. కుష్ఠు అతనిని విడిచిపెట్టినప్పుడు అతడు శుద్ధుడు మరియు శుద్ధీకరణ ఆచారములు జరిగించిన పిమ్మట మరింత శుద్ధుడు; కాని అతడు బలులు అర్పించిన పిమ్మట, అథదూ నిజముగా పవిత్రుడు!

మునుపు ఉపయోగించబడిన సారుప్యతలకు మరల వస్తూ, ఒక వ్యక్తి మొట్ట మొదటిసారిగా డ్రైవింగ్ లైసెన్స్ పొందడానికి అనుసరించు పద్ధతులను మరియు కుష్ఠువ్యాధి కలిగినవాడు శుద్ధీకరణ కొరకు అనుసరించు పద్ధతులను పోల్చవచ్చును. ఈ కుష్ఠువ్యాధి యొక్క నిజమైన వైద్యము అనేది లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయడానికి ముందు ఎలా నడపాలో నేర్చుకొనే వ్యక్తికి సమాంతరముగా ఉంటుంది. శుద్ధీకరణ ఆచారములు కుష్ఠురోగి పవిత్రతను ప్రకటిస్తాయి, అదే విధముగా డ్రైవింగ్ పరీక్షలో ఉత్తీర్ణత చెందుట వలన ఆ వ్యక్తిని లైసెన్స్ వచ్చే అవకాశం ఉంటుంది. డ్రైవర్ లైసెన్స్ పొందడానికి రుసుము చెల్లించినట్లుగా బలి కూడా అర్పించబడుతుంది. (కుటుంబమును తిరిగి పొందుకొనుటకు ఒక వ్యక్తికి దేవుడు విధించిన “విధి” ఇది.) పవిత్రత పొందుటకు అన్ని నియమాలను పాటించిన తరువాత, ప్రభుత్వ రహదారులలో వాహనమును నడుపుటకు అన్ని నియమాలను జరిగించిన నూతన డ్రైవర్ వలే మునుపు కుష్ఠురోగియైనవాడు ప్రత్యక్ష గుడారములో అరాధించవచ్చు.

దేవుడు మూడు (ధాన్య నైవేద్యముతూ కలిగి నాలుగు) విధములైన బలులను ఎందుకు కోరాడు? వాక్యభాగములో చెప్పబడలేదు. ప్రతిదాని యొక్క ఫలితము ఒకే రీతిగా ఉన్నదని చెప్పబడిన తరువాత (“ప్రాయశ్చిత్తము”), బహుశా దేవుడు వాటి మధ్య వ్యత్యాసమును చూపించాలనుకోలేదు. అవన్నియు కలసి కోరిన ఉద్దేశములను నెరవేర్చెను: అపవిత్రమైన మరకను తొలగించి మరియు సహవాసమును మరల తిరిగి పొందుకోవడం. ఈ సందర్భంలో, “అపరాధ పరిహారార్థ అర్పణ” మరియు “పాప పరిహారార్థ అర్పణ” అను రెండు “అపరాధము” (అపవిత్రత) తొలగింపుకు సంబంధించి ఉండాలి మరియు “ప్రాయశ్చిత్తము” అను పదము నైతిక పాపములకు క్షమాపణకు బదులుగా “శుద్ధీకరణ ఆచారము” కొరకు ఉపయోగించబడింది.

మరొక అవకాశం ఏమనగా మునుపు మొదట్లో లేవీయకాండము చట్టములో ఇవ్వబడిన హెచ్చరికల వలె వివిధ రకములైనటువంటి అర్పణలు “పాపము” మరియు “అపరాధ”మునకు సంబంధించినవి. అలాగైతే, “అపరాధ పరిహారార్థ అర్పణ” పాపముకు ప్రాయశ్చిత్తముగా ఉపయోగించబడెను తద్వారా స్వస్థత కలుగుతుంది. కొంతకాలము

వరకు కుష్ఠువ్యాధి కలిగినవాడు అర్పణల పద్ధతిలో పాలుపొందలేడు గనుక ఆ సమయములో యాజకులను అతడు మద్దతు చేయలేని పరిస్థితిలో ఉంది ఉన్నాడు గనుక, అర్పణకు అర్పించుట వారికి కొరతను కొంతవరకు తీర్చుతుంది. Harrison ఈ అర్పణను "అపవిత్రముగా ఉన్నప్పుడు తాను అర్పించలేని అర్పణలకు మరియు బలులకు ఈ కార్యము నష్టపరిహారము" అని పిలచాడు.[12] "పాప పరిహారార్థ అర్పణ" అనేది కుష్ఠు గలవాడు దూరముగా ఉన్న సమయములో చేసిన పాపములకు ప్రాయశ్చిత్తముగా చూపించబడెను. "ధాన్య నైవేద్యము"తో సహా "దహన బలి" అర్పణ దేవుని దయ కొరకు సహజముగా అర్పించబడి యుండవచ్చు, అదే విధముగా కృతజ్ఞత భావమును మరియు దేవుని సేవకు మరల అర్పించుకొనుటను సూచిస్తుంది.

## బీదలకు సహాయము (14:21-32)

**21వాడు బీదవాడై పైచెప్పినదంతయు తేజాలని యెడల తన నిమిత్తము
ప్రాయశ్చిత్తము కలుగుటకై వాడు అల్లాడించుటకు అపరాధపరిహారార్థబలిగా ఒక
గొఱ్ఱపిల్లను నైవేద్యముగా తూములో పదియవవంతు నూనెతో కలిసిన గోధుమపిండిని
ఒక అర్ధసేరు నూనెను 22వారికి దొరకగల రెండు తెల్ల గువ్వలనేగాని రెండు పావురపు
పిల్లలనేగాని, అనగా పాపపరిహారార్థ బలిగా ఒకదానిని దహనబలిగా ఒక దానిని తీసికొని
రావలెను. 23వాడు పవిత్రతపొంది ఎనిమిదవ నాడు యెహోవా సన్నిధికి ప్రత్యక్షపు
గుడారముయొక్క ద్వారమునకు యాజకునియొద్దకు వాటిని తీసికొని రావలెను.
24యాజకుడు అపరాధ పరిహారార్థబలియగు గొఱ్ఱపిల్లను అర్ధసేరు నూనెను తీసికొని
అల్లాడించు అర్పణముగా యెహోవా సన్నిధిని వాటిని అల్లాడింపవలెను. 25అప్పుడతడు
అపరాధపరిహారార్థబలియగు గొఱ్ఱపిల్లను వధింప వలెను. యాజకుడు ఆ అపరాధ
పరిహారార్థబలిపశువు యొక్క రక్తములో కొంచెము తీసికొని, పవిత్రత పొంద గోరువాని
కుడిచెవి కొనమీదను, వాని కుడిచేతి బొటన వ్రేలిమీదను, వాని కుడికాలి బొటన
వ్రేలిమీదను దానిని చమరవలెను. 26మరియు యాజకుడు ఆ నూనెలో కొంచెము తన
యెడమ అరచేతిలో పోసికొని 27తన యెడమచేతిలో నున్న ఆ నూనెలో కొంచెము తన
కుడివ్రేలితో యెహోవా సన్నిధిని ఏడు మారులు ప్రోక్షింపవలెను. 28మరియు యాజకుడు
తన అరచేతిలోనున్న నూనెలో కొంచెము పవిత్రత పొంద గోరువాని కుడిచెవి కొనమీదను,
వాని కుడిచేతి బొటన వ్రేలిమీదను, వాని కుడికాలి బొటన వ్రేలిమీదను ఆ అపరాధ
పరిహారార్థ బలిపశువుయొక్క రక్తమున్న చోటను వేయవలెను. 29యాజకుని అరచేతిలో
నున్న కొదువ నూనెను అతడు పవిత్రత పొందగోరువానికి యెహోవా సన్నిధిని
ప్రాయశ్చిత్తము కలుగజేయుటకు వాని తలమీద పోయవలెను. 30అప్పుడు వానికి
దొరకగల ఆ తెల్లగువ్వలలోనేగాని పావురపుపిల్లలలోనేగాని ఒక దాని నర్పింపవలెను.
31తన నైవేద్యము గాక వాటిలో తనకు దొరకగల పాపపరిహారార్థబలిగా ఒక దానిని
దహనబలిగా ఒకదానిని అర్పింపవలెను. అట్లు యాజ కుడు పవిత్రత పొందగోరువాని
నిమిత్తము యెహోవా సన్నిధిని ప్రాయశ్చిత్తము చేయవలెను. 32కుష్ఠుపొడ కలిగినవాడు
పవిత్రత పొందతగినవాటిని సంపాదింపలేని యెడల వాని విషయమైన విధి యిదే.**

మిగిలిన దేవుని పరిశుద్ధ ప్రజలతో తిరిగి సహవాసమును ఏర్పాటు చేసుకొనుటకు కడుగబడిన కుష్ఠురోగి అర్పించు బలులను గూర్చి చర్చించబడిన తరువాత, దేవుడు ఒక మినహాయింపును ఇచ్చెను. అదే ఫలితమును పొందుకొనుటకు పేదవారు చిన్న బలిని అర్పించవచ్చును అని ఆయన వివరించెను.

**వచనములు 21, 22.** వచనములు 10 నుండి 20 వరకు గల వాక్యములను పదము వెంబడి పదము చొప్పున అంతయు పునరావృతం చేస్తుంది ఈ భాగము. ఒకేఒక్క వ్యత్యాసం ఏమనగా మూడు అర్పణలకు మూడు గొర్రెపిల్లలను అర్పించుటకు బదులుగా, శుద్ధి చేయబడు వ్యక్తి ఒక **మగ గొర్రెపిల్లను** మరియు **రెండు తెల్లగువ్వలను (లేదా రెండు పావురపు పిల్లలు)** అర్పించవలయును. పక్షులు సేకరించుటకు తక్కువ ధరకు దొరుకుతాయి అందువలన **బీదవారికి అందుబాటులో** ఉంటుంది.

**వచనములు 23-32.** మునుపటి భాగము వలె, శుద్ధి చేయబడిన వ్యక్తి **అపరాధ పరిహారార్థబలిగా** ఒక **గొర్రెపిల్లను** మొదట అర్పించవలెను (14:23, 24). యాజకుడు ఆ **రక్తమును** పవిత్రత పొందగోరువాని యొక్క కుడిచెవి కొనమీదను, వాని కుడిచేతి బొటన వ్రేలిమీదను, వాని కుడికాలి బొటన వ్రేలిమీదను దానిని చమరవలెను (14:25). యాజకుడు **ఆ నూనెలో కొంచెము . . . యెహోవా సన్నిధిని ఏడు మారులు ప్రోక్షింపవలెను** (14:26, 27). పవిత్రత పొందగోరువాని యొక్క **కుడిచెవి కొనమీదను, వాని కుడిచేతి బొటన వ్రేలిమీదను, వాని కుడికాలి బొటన వ్రేలిమీదను** కూడా ప్రోక్షింపవలెను (14:28). తదుపరి, **కొదువనూనెను** మునుపు కుష్ఠుగా ఉన్న వ్యక్తి **తలమీద పోయవలెను** (14:29). అప్పుడు యాజకుడు ఒక పక్షిని **పాప పరిహారార్థబలిగా** మరొక దానిని **దహనబలిగా** అర్పించవలెను. మూడు బలుల ఫలితము **ప్రాయశ్చిత్తము** (14:30, 31).

ఈ భాగము యొక్క అర్థము ఏమనగా ఆర్థికంగా ప్రయోజనము పొందని వాడు (14:32) ఆత్మీయంగా ప్రయోజనము లేనివాడు కాడు. లేవీయకాండము మునుపు అధ్యాయములలో చర్చించబడిన పాప పరిహారార్థబలుల సందర్భం వలె, తక్కువ ఉన్నవారి నుండి తక్కువ పొంది దేవుడు తృప్తి చెందుతున్నాడు.[13] బీదలు కూడా దేవునిని ఇష్టపెట్టగలరు.

## కుష్ఠు గృహాలు (14:33-53)

### పరీక్ష మరియు చికిత్స (14:33-42)

**[33]మరియు యెహోవా మోషే అహరోనులకు ఈలాగు సెలవిచ్చెను: [34]నేను స్వాస్థ్యముగా మీకిచ్చుచున్న దేశమునకు మీరు వచ్చినతరువాత, మీ స్వాస్థ్యమైన దేశములోని యే యింటనైనను నేను కుష్ఠుపొడ కలుగ జేసినయెడల [35]ఆ యింటి యజమానుడు యాజకునియొద్దకు వచ్చి నా యింటిలో కుష్ఠుపొడ వంటిది నాకు కనబడెనని అతనికి తెలియ చెప్పవలెను [36]అప్పుడు ఆ యింటనున్నది యావత్తును అపవిత్రము కాకుండునట్లు, యాజకుడు ఆ కుష్ఠుపొడను చూచుటకు రాకమునుపు**

**అతడు ఆ యిల్లు వట్టిదిగాచేయ నాజ్ఞాపింపవలెను. ఆ తరువాత యాజకుడు ఆ యిల్లు చూచుటకై లోపలికి వెళ్లవలెను. [37]అతడు పొడ చూచినప్పుడు ఆ పొడ యింటి గోడలయందు పచ్చ దాళుగానైనను ఎఱ్ఱదాళుగానైనను ఉండు పల్లపుచారలు గలదై గోడకంటె పల్లముగా ఉండిన యెడల [38]యాజకుడు ఆ యింటనుండి యింటివాకిటికి బయలువెళ్లి ఆ యిల్లు ఏడు దినములు మూసి యుంచవలెను. [39]ఏడవనాడు యాజకుడు తిరిగి వచ్చి దానిని చూడవలెను. అప్పుడు ఆ పొడ యింటి గోడలయందు వ్యాపించినదైన యెడల [40]యాజకుని సెలవు చొప్పున ఆ పొడగల రాళ్లను ఊడదీసి ఊరి వెలుపలనున్న అపవిత్రస్థలమున పారవేయవలెను. [41]అప్పుడతడు ఆ యింటిలోపలను చుట్టు గోడలను గీయింప వలెను. వారు గీసిన పెల్లలను ఊరివెలుపలనున్న అపవిత్ర స్థలమున పారబోసి [42]వేరురాళ్లను తీసికొని ఆ రాళ్లకు ప్రతిగా చేర్పవలెను. అతడు వేరు అడుసును తెప్పించి ఆ యింటిగోడకు పూయింపవలెను.**

కుష్ఠువ్యాధి నుండి నివారించబడిన వ్యక్తితో ఎలా చర్చించాలోననిన విషయముపై ఆయన హెచ్చరికలను ముగించిన తరువాత, ఇంటిని ప్రభావితం చేస్తున్న కుష్ఠువ్యాధి పైకి దేవుని దృష్టి మళ్లింది.

**వచనము 33.** క్రింది ఇవ్వబడిన దర్శనము దేవుని నుండి వచ్చినదను అదే విధమైన ప్రకటనతో భాగము మొదలౌతుంది. అయితే. ఈ సందర్భంలో, ఇది మోషేకు మాత్రమే చెప్పబడలేదు గాని **మోషే** మరియు **అహరోనులకు** చెప్పబడెను (13:1 చూడండి).

**వచనము 34.** ఈ చట్టము భవిష్యత్తు పరిస్థితులకు సంబంధించినది. ఇశ్రాయేలీయులు కనానుకు ప్రయాణము చేయుచుండగా వారు గుడారములలో నివసించిరి. వారు స్థిరపడిన తరువాతనే వారు గృహములలో ఉంటూ పట్టణములలో నివాసము చేసిరి. అందువలన, గృహములోని కుష్ఠువ్యాధికి సంబంధించిన నియమాలు ఇశ్రాయేలీయులు కనానుకు చేరుకొనిన తరువాత అన్వయించబడినవి.

క్రింది చర్చించబడుచున్న అంశమును వచనము 34 పరిచయం చేస్తున్నప్పటికి, ఇది రెండు ప్రాముఖ్యమైన వేదాంత సూత్రములను చెప్తుంది. (1) ఇశ్రాయేలీయులు వాస్తవానికి ఒక్కరోజులో **కనాను దేశమును** ప్రవేశించి దానిని స్వాధీనము చేసుకొంటారు. దేవుడు కొంతకాలం క్రితం చేసిన వాగ్దానమును నేరవేర్చును. (2) వారు ప్రయాణము చేయుచున్న దేశములో దేవుడు ఇంకను నడిపించువాడిగా ఉంటాడు. “అనుకోకుండా ఏ యింటనైనను కుష్ఠుపొడ కలిగిన యెడల . . .” అని ఆయన చెప్పలేదు గాని **యే యింటనైనను నేను కుష్ఠుపొడ కలుగజేసినయెడల** అని చెప్పెను. దేవుడు ఐగుప్తులో మరియు ఎడారిలో వారితో ఉన్నట్లే కనాను దేశములో కూడా వారితో ఉంటాడు. మంచి గాని లేదా చెడు గాని జరిగిన యెడల అది ఆయనకు జరుగుతుంది, గృహములో ఉన్న కుష్ఠుపొడతో సైతం. భూమిమీద జరుగు ప్రతిదానికి ఆయనే కారకుడని తెలియపరచబడెను.[14]

యింటి యజమాని తన గృహములో “గుర్తు”గా కనిపించు ఈ “కుష్ఠరోగము” ఏమిటి? స్పష్టముగా, ఇది వ్యక్తికి కాకుండా ఇంటిలో ఉన్నది గనుక, ఇది కుష్ఠుగా పిలువబడే వ్యాధి కాదు (Hansen’s disease), లేదా అధ్యాయము 13లో

చెప్పబడినట్లుగా ఒక వ్యక్తిని అపవిత్రునిగా పరిగణించే ఏ విధమైన చర్మవ్యాధి కూడా కాదు. అది ఏమైనను సరే, ఈ నియమాలలో ముందుగా మాట్లాడిన రోగములవలె కనబడియుండవచ్చు.[15] బహుశా, కుష్ఠువ్యాధి "వస్త్రమునకు" వలె ఇది కూడా ఒక విధమైన బూజు, ఫంగస్ లేదా గోడ లోపల ప్రభావితం చేసే తెగులు.

**వచనము 35. కుష్ఠుపొడ** గృహములో కనబడినప్పుడు పాటించవలసిన సూత్రములు, ఒక వ్యక్తికి కుష్ఠు కలిగినప్పుడు ఆ వ్యక్తిని ఏమి చేయాలి అను దానిని గూర్చి చెప్పబడిన సూత్రములతో సమానముగా ఉన్నది మొదట, **యజమానుడు** మరియు "పొడ"ను కనుగొనిన వ్యక్తి, దానిని గూర్చి **యాజకునికి** తెలియజేయవలెను. యాజకుని బాధ్యత ఏమనగా గృహములో మరియు ప్రజల మధ్య "అపవిత్రునిడు మరియు పవిత్రుడు ఎవరో నిర్ణయించుట" (10:10).

**వచనములు 36, 37.** తదుపరి, **యాజకుడు** ఆ **పొడ** నిజముగా కుష్ఠువ్యాధో కాదో చూచుటకు రాకమునుపు అతడు ఆ **యింటిని** ఖాళీ చేయించవలెను. స్పష్టముగా, కుష్ఠుగా నిర్ణయించినప్పుడు యింటిలో ఏదైనా ఉండినయెడల అది కూడా ఆ **అపవిత్రతలో** భాగంగా ఉంటుంది.

అప్పుడు **యాజకుడు యింటిలోకి** ప్రవేశించి అనుమానంగా ఉన్న మచ్చలను పరీక్షించవలెను. ఒక ఇంటి యొక్క గోడకు కుష్ఠువ్యాధి సోకిందో లేదో పరీక్షించుట ఒక వ్యక్తికి కుష్ఠువ్యాధి సోకినదో లేదో పరీక్షించు విధముగానే జరగవలసియున్నది. యాజకుడు రెండు పరిస్థితుల కొరకు కనిపెట్టాలి. (1) పొడ అంటుకొనిన ప్రదేశము **పచ్చదాదాళుగానైనను ఎఱ్ఱదాళుగానైనను ఉండు పల్లపుచారలు గలదై ఉన్నదా**? (2) సమస్య యింటి గోడల ఉపరితలము కంటే పల్లముగా ఉన్నదా?

**వచనము 38.** యాజకుడు ఈ లక్షణములను కుష్ఠుగా అనుమానం ఉన్న గోడపై ఉండడం కగ్రహించినట్లైతే, ఆయన **ఆ యిల్లును ఏడు దినములు మూసియుంచవలెను** [סָגַר, *సగర్*], అక్షరార్థంగా "మూసివేయడం" అని అర్థం.

**వచనములు 39-42.** ఏడు రోజుల తరువాత **యాజకుడు** మరల **యింటిని** చూడాలి. ఒకవేళ కుష్ఠు **పొడ వ్యాపించిన** యెడల (14:39), అప్పుడు ఆ "వ్యాధికి" చికిత్స ఆరంభమవుతుంది. అది తొలగింపు మరియు భర్తీచేయుటను కలిగియుంటుంది. తొలగింపు దశలో, **యాజకుడు** కుష్ఠు ఉన్నచోట **రాళ్లను ఊడదీసి ఊరివె లుపలనున్న అపవిత్రస్థలమున** పారవేయాలి (14:40). ఇంకా, అతడు **చుట్టు గోడలను గీయింపవలెను** మరియు **గీసిన పెల్లలను ఊరి వెలుపలనున్న అపవిత్రస్థలమున** పారబోయాలి (14:41). అప్పుడు ఆ యిల్లు భర్తీ దశకు సిద్ధముగా ఉంటుంది. వ్యాపించిన **రాళ్లను** పెల్లలను తీసివేసిన తరువాత, వేరు **రాళ్లను** తీసికొని తొలగింపబడిన వాటికి **ప్రతిగా** వాడబడతాయి, మరియు **యిల్లు** మరల పూయింపవలెను (14:42).

ఈ పద్ధతికి రెండు సాధ్యమైన ఫలితాలను గూర్చి అనుసరించు సూచనలు మాటలాడతాయి. ఆ యిల్లు శుద్ధీకరణకు అర్హము లేక అర్హము కాకపోవచ్చు. ప్రశ్న ఏమనగా ఆ యిల్లు పూర్తిగా కుష్ఠు నుండి విడిపింపబడినదా లేదా అనేది.

## స్వస్థపరచబడలేని ఒక సందర్భము (14:43-47)

**[43]అతడు ఆ రాళ్లను ఊడదీయించి యిల్లుగీయించి దానికి అడుసును పూయించిన తరువాత ఆ పొడ తిరిగి ఆ యింట బయలు పడినయెడల యాజకుడు వచ్చి దాని చూడవలెను. [44]అప్పుడు ఆ పొడ ఆ యింట వ్యాపించినయెడల అది ఆ యింటిలో కొరుకుడు కుష్ఠము; అది అపవిత్రము. [45]కాబట్టి అతడు ఆ యింటిని దాని రాళ్లను కఱ్ఱలను సున్నమంతటిని పడ గొట్టించి ఊరి వెలుపలనున్న అపవిత్రస్థలమునకు వాటిని మోయించి పారబోయింపవలెను. [46]మరియు ఆ యిల్లు పాడువిడిచిన దినములన్నియు దానిలో ప్రవేశించువాడు సాయంకాలమువరకు అపవిత్రుడగును. [47]ఆ యింట పండుకొనువాడు తన బట్టలు ఉదుకు కొనవలెను. ఆ యింట భోజనముచేయు వాడు తన బట్టలు ఉదుకుకొనవలెను.**

మొదటి అవకాశము వర్ణించబడిన పద్ధతి బహుశా ప్రభావితము కాకపోవచ్చు. “కుష్ఠు” తొలగించుటకు చేయుచున్న ప్రయత్నాలకు బదులుగా అది తిరిగి రావచ్చు.

**వచనములు 43, 44.** వ్యాపించబడిన ప్రదేశములు యొక్క తొలగింపు మరియు భర్తీ సమస్యను పరిష్కరించుటకు ఖచ్చితం కాదు. ఒకపేళ, ఇదంతయు చేసిన తరువాత, **ఆ పొడ తిరిగి బయలుపడినయెడల** - బహుశ, ఆ ఇంటి యజమాని దానిలోనికి తిరిగివచ్చిన తరువాత మరియు కొంత సమయము గడచిన తరువాత - **యాజకుడు** రెండవసారి వచ్చి దాని **చూడవలెను.** ఒకపేళ అతడు **ఆ పొడ వ్యాపించినదని** నిర్ధారిస్తే, అతడు ఆ పొడను **కొరుకుడు కుష్ఠము** ఆ ఇల్లు **అపవిత్రము** అని ప్రకటించవలసి ఉంటుంది.

**వచనము 45.** అలాంటి ఒక సందర్భములో, **అతడు** (అనుమానం లేకుండా ఇతరులచేత సహాయపడబడేవాడు, యాజకుడు) దానిని మొత్తముగా **పడగొట్టించి**, దాని నిర్మాణములో వాడిన సమస్తమును తీసికొని **ఊరివెలుపలనున్న అపవిత్ర స్థలమునకు వాటిని మోయించి** పారబోయాలి.

**వచనములు 46, 47.** అంతేకాకుండ, **అది పాడువిడచిన దినములలో ఆ యింటి** లోనికి ప్రవేశించువాడు, అది అపవిత్రముగా ఉన్నప్పుడు అతనితో కలిసి భోజనము చేయు వాడు లేక పండుకొనువాడు **అపవిత్రము** గా ప్రకటించబడతాడు. మొదటి సందర్భములో అపవిత్రత **సాయంకాలము వరకు** ఉండేది, మరియొక సందర్భములు అతడు **తన బట్టలు ఉదుకుకొనవలెను.**

## శుద్ధిచేయు ఆచారాలు (14:48-53)

**[48]యాజకుడు వచ్చి లోపల ప్రవేశించి చూచునప్పుడు ఆ యింటికి అడుసు వేసిన తరువాత ఆ పొడ యింటిలో వ్యాపింపక పోయినయెడల, పొడ బాగుపడెను గనుక ఆ యిల్లు పవిత్రమని యాజకుడు నిర్ణయింపవలెను. [49]ఆ యింటి కొరకు పాపపరిహారార్థబలి అర్పించుటకు అతడు రెండు పక్షులను దేవదారు కఱ్ఱను రక్తవర్ణపు నూలును హిస్సోపును తీసికొని [50]పారు నీటిపైన మంటి పాత్రలో ఆ పక్షులలో ఒకదానిని వధించి**

**[51]ఆ దేవదారు కఱ్ఱను హిస్సోపును రక్తవర్ణపు నూలును సజీవమైన పక్షిని తీసికొని వధింపబడిన పక్షి రక్తములోను పారు నీటిలో వాటిని ముంచి ఆ యింటిమీద ఏడు మారులు ప్రోక్షింపవలెను. [52]అట్లు ఆ పక్షి రక్తముతోను ఆ పారు నీటితోను సజీవమైన పక్షితోను దేవదారు కఱ్ఱతోను హిస్సోపుతోను రక్త వర్ణపు నూలుతోను ఆ యింటి విషయములో పాపపరి హారార్థబలి అర్పింపవలెను. [53]అప్పుడు సజీవమైన పక్షిని ఊరివెలుపల నెగర విడువవలెను. అట్లు అతడు ఆ యింటికి ప్రాయశ్చిత్తము చేయగా అది పవిత్రమగును.**

మరియొక అవకాశం ఏమిటంటే యిల్లు పవిత్రముగా ప్రకటించబడుటలో అవసరమైన ప్రక్రియకు ఫలితమిస్తుంది. అప్పుడు ఏమి జరుగుతుంది? దేవుడు ఆ యింటి యజమాని ఆ యింటి పవిత్రతను ఎలా వేడుక చేసుకోవాలో వర్ణించుటకు కొనసాగించాడు.

**వచనము 48.** ఆ యిల్లు బాగుచేసిన తరువాత కూడ, మనము చూసాము, కుష్ఠు ముద్ర మరల ప్రత్యక్షమై ఉండే అవకాశం ఉండి వ్యాపించినది - కాని అది అలా ఉండకపోవచ్చు. **యాజకుడు యింటిని** చూచిన తరువాత అది ఒకసారి **అడుసువేసిన తరువాత**, అతడు **పొడ . . . వ్యాపించలేదు** లేక **తిరిగిరాలేదు** అని కనుగొనవచ్చు.[16] ఒకవేళ అలాగైతే, అతడు ఆ యింటిని **పవిత్రముగా** ప్రకటిస్తాడు.

**వచనములు 49-53.** ఒకసారి **యిల్లు** పవిత్రముగా ప్రకటించిన తరువాత, బాగుపడెనని ప్రకటించబడిన ఒక కుష్ఠువాడు ఆచారముగా శుద్ధీకరింపబడినట్లు దాదాపుగా ఖచ్చితమైన అదే విధానములో ఆచారముగా అది ప్రక్షాళన చేయబడాలి. ఒక మానవుడు కుష్ఠు నుండి స్వస్థపరచబడిన సందర్భములో, యింటి యొక్క ఆచార పవిత్రత దాని ప్రాయశ్చిత్తమును దానితో కలిగిలేదు; అది కేవలం ఆ ఇల్లు పవిత్రమని చెప్పినది.

మరల, ప్రాయశ్చిత్తమునకు **రెండు పక్షులు, దేవదారు కఱ్ఱ, రక్తవర్ణ నూలు, హిస్సోపు** తీసికొనుట అవసరము (14:49). **పారు నీటిపైన మంటి పాత్రలలో ఒక దానిలో ఒక పక్షిని** వధించాలి (14:50). అప్పుడు సజీవమైన పక్షి, దేవదారు కఱ్ఱను, హిస్సోపును, నూలును వధింపబడిన పక్షి యొక్క **రక్తములో పారునీటిలో** కలిపి ముంచబడాలి. ఆ రక్తము పవిత్రమైన **యింటిపై ఏడు మారులు** ప్రోక్షించబడాలి - బహుశా, **కఱ్ఱ, హిస్సోపు, నూలు** వాడాలి (14:51, 52). **అప్పుడు సజీవమైన పక్షిని ఊరివెలుపల నెగర విడువవలెను** (14:53).[17]

ఈ ఆచారాల యొక్క ఫలితము యాజకుడు **ఆ ఇంటికి ప్రాయశ్చిత్తము చేయగా అది పవిత్రమవుతుంది** (14:53). ఇక్కడ "ప్రాయశ్చిత్తము" పాపముల క్షమాపణకు కాదుగాని ఆచార శుద్ధీకరణకు సూచిస్తుంది. (యిల్లు పాపము చేయలేవు అందువలన పాపక్షమాపణ అవసరం లేదు.) యిల్లు ఏ సందర్భములో విడువబడిన లేక అపవిత్రపరచబడిన, ప్రాయశ్చిత్తము చేయబడిన వాస్తవము అది మరల పవిత్రమని మానవులు నివసించుటకు యోగ్యమని సూచించబడుతుంది.

*కుష్ఠుతో నున్న యిల్లను గూర్చి రెండు ప్రశ్నలు.* రెండు ప్రశ్నలు మిగిలినవి. మొదటిది, దేవుడు ఎందుకు కుష్ఠు యిళ్లకు ఆపాదించులాగున చేసి, అందువలన అవి

“అపవిత్రముగా” విభాగింపబడినవి? శుద్ధీకరించు ఆచారము చేరియున్నది. ఈ సందర్భములో (ఇతరమైన వాటివలె), ఒక యింటి గోడపై పెరుగుచున్న ఆకుపచ్చ బూజు, తెగులు, పుట్టగొడుగు, లేక పొడి తెగులు కన్నా వికారమైనది; అది అసహజమైనది మరియు అసాధారణమైనది కూడ. ఈ వాస్తవం దానికదే “అపవిత్రము” అనే దానియొక్క పదవికి దారితీయుటకు సరిపోతుంది.[19] బహుశా, ఇశ్రాయేలు దేశము యొక్క ఆరోగ్యము ఒక ఇంటిలో “కుష్ఠు” ఉండుట గూర్చి దేవుని యొక్క ఆందోళనకు కారణమైయున్నది. అనుమానం లేదు, ఒకవేళ ఒక ఇంటిగోడ లోపల బూజు, తెగులు, లేక ఇతర రకమైన తెగులు పెరిగితే, దానిలో నివసించు ప్రజలు ఒక అనారోగ్య వాతావరణమునకు బహిర్గతమగుదురు. యింటిని “అపవిత్రము”గా విభాగించుచు అప్పుడు సమస్యను పరిష్కరించుట ఇశ్రాయేలు ప్రజల యొక్క ఆరోగ్యము క్షేమము కొరకు మంచిగా ఉంటుంది.

రెండవది, తొలగించలేని విధముగా “కుష్ఠు” చేత వ్యాపింపబడినట్లు కనబడిన ఒక యింటిని నాశనము చేయుట ఒక తగిన క్రియయేనా? “ఒక యింటిపై కుష్ఠు” యొక్క సమస్యకు చివరి పరిష్కారము దీర్ఘకాలికంగా కనబడుతుండగా, అది రెండు లక్ష్యాలను సాధించినది. (1) ఇది దేవుడు తన ప్రజలపై మరియు వారు నివసించు ఇళ్లపై ఉంచిన ఆచార సమతుల్యత ప్రాముఖ్యతను నొక్కి చెప్పినది. తెగులుతో నింపబడిన యిల్లు ఇశ్రాయేలు ఎదుర్కొనిన ఇతర నివాసితులైన ప్రజలను చిత్రీకరించి యుండవచ్చు, కాని దేవుడు ఆయన దేశమును అలాంటి నివాసితుల చేత దెబ్బతినాలని కోరలేదు. (2) బహుశ మరింత ప్రాముఖ్యమైనది ప్రజలకు కొన్ని రకాల బూజు లేక తెగులు యొక్క సంక్రమణ నుండి యింటిని నాశనము చేయకుండ వ్యాపించుట నివారించుటకు మార్గము ఉండి ఉండకపోవచ్చు.

ఒకవేళ “కుష్ఠు” వలన ఒక యింటిని నాశనం చేయడం ఒక చిన్న సమస్యను అదుపులో ఉంచుటకు ఒక తీవ్రమైన నిర్ణయం తీసికొనినట్లు కనబడితే, యునైటెడ్ స్టేట్స్ లో ఈరోజుకు కనీసం దీనికి సమాంతరముగా ఉంటుంది. కొన్ని పట్టణాలు పొరుగున నివసించు ప్రజలపై ప్రతికూల ప్రభావాలు లేని శిధిలమైన ఇల్లకు తప్పకుండ ముద్రలను రూపొందించి యుంటాయి. వాటి భయంకరమైన స్థితి వలన ఇల్లు భవనాలు కొన్నిసార్లు పడగొట్టబడి నాశనం చేయబడతాయి. ఉదాహరణకు, ఒకవేళ ఒక పాత భవనం వాడడం కొనసాగిస్తూ ఉంటే, ఏ రాతినార అయిన తొలగించుటకు యజమానికి ఒక గొప్ప మొత్తము అవుతుంది. కాలిఫోర్నియాలో ఒక సమాజము ఈ పరిస్థితిని చాలాకాలము క్రిందట ఎదుర్కొనినది. ఆ సంఘ భవనము (అరపై సంవత్సరాల క్రితము నిర్మించబడినది) నుండి ప్రమాదకరమైన రాతినార తొలగించుటకు దాని నిర్మాణమును పునర్నిర్మించుటకు అయ్యే ఖర్చు ఒక క్రొత్త భవన నిర్మాణం కలిగియుండుటకు అయ్యే ఖర్చు కన్నా ఎక్కువ అని కనుగొనబడినది. అందువలన, అవి పాత భవనాలు పడగొట్టి (“కుష్ఠు” కాకుండ రాతినార చేత “వ్యాధిసంక్రమించినది”) ఒక క్రొత్తది నిర్మించబడాలని పరిగణించబడినది.[19] ఈరోజుకు కూడ, ఒక “వ్యాధి సంక్రమించిన” యిల్లు నాశనం చేయబడాలి.

## ఒక సారాంశము: కుష్ఠు యొక్క విధి (14:54-57)

**[54]ప్రతివిధమైన కుష్ఠుపొడను గూర్చియు, బొబ్బను గూర్చియు [55]వస్త్రకుష్ఠమునుగూర్చియు, వస్త్రమునకైనను ఇంటికైనను కలుగు కుష్ఠమునుగూర్చియు, [56]వాపును గూర్చియు, పక్కునుగూర్చియు, నిగనిగ లాడు మచ్చను గూర్చియు, [57]ఒకడు ఎప్పుడు అపవిత్రుడగునో, యెప్పుడు పవిత్రుడగునో తెలియజేయుటకు ఇది కుష్ఠమును గూర్చిన విధి.**

14:1-53లో దేవుని చేత ఇవ్వబడిన విధుల యొక్క భాగము ఒక సారాంశముతో ముగించబడుతుంది.[20]

**వచనములు 54-57.** ఈ సారాంశము ప్రకటన కేవలం ఈ అధ్యాయమునకే కాదు, గాని 13 మరియు 14 రెండు అధ్యాయాలను సూచిస్తుంది. అది **ప్రతివిధమైన కుష్ఠుపొడను** కేవలం **ఒక మచ్చ** చేత వ్యాపించిన ప్రజలకు మాత్రమే విధి అన్వయం, గాని అలాగే ఒక **కుష్ఠు వస్త్రము** లేక ఒక కుష్ఠు **ఇల్లు** కూడ (14:54, 55). స్పష్టముగా, ఈ **పొడ** కొరకు లక్షణాలు ఒక వ్యక్తి, ఒక వస్త్రము, లేక ఒక యింటిపై సమానము. అలాంటి ఒక పొడ "ఒక బొబ్బ" యొక్క రూపం కలిగిన ఒక **వాపు**, **పక్కు**, లేక **నిగనిగలాడు మచ్చ** (14:56).

చట్టము యొక్క ఉద్దేశము గ్రంథములో ముందుగా కనబడు యాజకత్వము యొక్క విద్యాపరమైన విధి యొక్క ఉద్దేశామును పునరుద్ఘాటిస్తుంది: **వారు యెప్పుడు అపవిత్రులగుదురో యెప్పుడు పవిత్రులగుదురో బోధించుటకు** (14:57). ప్రజలను వ్యాధి సంక్రమించుట కొరకు స్థలమును పరీక్షించుట ద్వారా యాజకులు "అపవిత్రులు మరియు పవిత్రుల మధ్య . . . ఒక వైవిధ్యం చేయుటకు" వారి బాధ్యతను పరిపూర్ణం చేశారు (10:10). లేవీయ న్యాయవిధులలోని ఈ భాగములోని అంశము ఈ వాక్యభాగమును ముగింపుకు తెస్తుంది: **ఇది కుష్ఠమును గూర్చిన విధి** (14:57).

## అన్వయము

### ఈరోజు దేవుని యొక్క "యింటికి" సోకి ఉన్నప్పుడు (అధ్యా. 14)

పాత నిబంధన సమయాలలో, లేవీయులు "కుష్ఠు" అని పిలచు దానితో ఇల్లు సోకి యుండవచ్చు. ఆ పరిస్థితి బహుశా పొడి తెగులు, బూజు, తెగులు లేక యింటి లోపలి గోడలపై పరుగుచున్న అదేవిధమైన ఏదోఒక తెగులు. ఒకవేళ అలాంటి అంటువ్యాధి కనబడితే, ప్రజలు లేవీయకాండము 14లో సూచించిన పద్ధతిని అనుసరించి ఆ వ్యాధితో వ్యవహరించాలి. యిల్లు పరీక్షించబడి అప్పుడు ఏడురోజులు వరకు గోడలలో రంగుమారడం నిజముగా కుష్ఠు అని నిర్ధారించుటకు నిర్బంధించబడాలి. ఒకవేళ అది ఒక ప్రాణాంతక కుష్ఠు పరిస్థితికి మారితే, సోకిన రాయి తొలగించబడి భర్తీచేయబడాలి; మరియు గోడలు పూయించాలి. చివరికి, ఒకవేళ సమస్య తిరిగివస్తే, అది నయముకానట్లు నిర్ధారించబడాలి. అప్పుడు ఇల్లు అంతయు - ఒక తీవ్రమైన

పరిష్కారము కాకపోయినా, గాని వ్యాధి వ్యాపించకుండ నిర్మూలించుటలో ప్రభావవంతముగా ఉండుటకు నాశనము చేయబడాలి.

ఈ సూచనలు ఈరోజు మన జీవితాలకు ఎలా మనము అన్వయించుకోవచ్చు? మూడు ప్రశ్నలు సమాధానము చెప్పబడాలి.

1. *ఏ "యిల్లు" మనకు ఈరోజు ఆందోళన కలిగించాలి?* మనము సహజముగా మనము నివసించు గృహాలపై ఆందోళన కలిగియుంటాము, కాని ఈరోజు క్రైస్తవులు మరిముఖ్యముగా ఒక ఆత్మీయ గృహము గూర్చి ఆందోళన కలిగియుండాలి: దేవుని యొక్క గృహము, సంఘము. 1 తిమోతి 3:15 లో "ఇల్లు" (KJV) బహుశా "ఇంటివారిని" (NASB) లేక దేవుని యొక్క "కుటుంబము" (CEV) సూచించుచుండగా, ఇతర క్రొత్త నిబంధన వాక్యము సంఘమును ఒక భవనమునకు, దేవుని యొక్క "గృహము" నకు సమానము అని పోల్చుతాయి.

పౌలు తన గూర్చి తాను "నేర్పరియైన శిల్పకారుడు" అని మాటలాడినప్పుడు (1 కొరింథీ. 3:10), అతడు ఒక భవనము నిర్మించుటలో ఒక నిర్మాణకుడు చేసిన పనికి సంఘములు నాటుతూ నిర్మిస్తూ తాను చేసిన పనిని పోల్చుకొనుచున్నాడు. అతడు సంఘమును "దేవుని ఆలయము" గా మాట్లాడుట కొనసాగిస్తూ (1 కొరింథీ. 3:16), దానికి సంబంధించి, సంఘము ఒక ఆత్మీయ భవనము అని చెప్పుచున్నాడు. అతడు క్రైస్తవులను వర్ణిస్తూ, అదేవిధమైన ఒక పోలికను ఎఫెసీలో ఈ క్రింది విధముగా చేశాడు:

> కాబట్టి మీరు . . . పరిశుద్ధులతో ఏక పట్టణస్థులును దేవుని యింటివారునై యున్నారు. క్రీస్తుయేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా అపొస్తలులును ప్రవక్తలును వేసిన పునాదిమీద మీరు కట్టబడియున్నారు. ప్రతి కట్టడమును ఆయనలో చక్కగా అమర్చబడి, ప్రభువునందు పరిశుద్ధమైన దేవాలయ మగుటకు వృద్ధిపొందుచున్నది. ఆయనలో మీరు కూడ ఆత్మమూలముగా దేవునికి నివాసస్థలమై యుండుటకు కట్టబడుచున్నారు (ఎఫెసీ. 2:19-22).

పేతురు అదేరకమైన రూపకమును అతడు క్రైస్తవులు "సజీవమైన రాళ్లవలె, . . . ఆత్మ సంబంధమైన మందిరముగా కట్టబడుచున్నారు" అని చెప్పినప్పుడు ఉపయోగించాడు (1 పేతురు 2:5).

2. *దేవుని యొక్క "గృహము" అనగా సంఘము, ఈరోజు "కుష్ఠు" వంటి దేనితోనైన సోకియుండునా?* ఒక భావనలో, ఒకవేళ సంఘము, ఒక గృహము, పాత నిబంధన సమయాల వలె "కుష్ఠు" సోకియుండునా? స్పష్టముగా, సంఘము ఒక సాహిత్య భవనం, బూజు లేక తెగులు వంటి పరిస్థితులు నిజముగా దాని క్షేమముపై ప్రభావం చూపలేవు; కాని లేవీయకాండము 14లో కనానులో ఇశ్రాయేలీయుల యొక్క భౌతిక యిల్లకు "కుష్ఠు పొడ" వలె దాని యొక్క మంచికి ఇతర సమస్యలు ప్రమాదం కావచ్చు.

యూదా అబద్ధ బోధకులను గూర్చి చెప్పినట్లు పాత నిబంధనలో ఉదహరించిబడినట్లు ఒక "కుష్ఠు పొడ" వంటి దానిచేత ఈరోజు సంఘము అంతరించిపోగలదు: "మీ ప్రేమవిందులలో దొంగమెట్టలుగా ఉన్నారు" (యూదా 12; NRSV). అలాంటి "మచ్చలు" పాత నిబంధన యుగములో ఇళ్లను సోకిన వ్యాధులవలె

అనిపిస్తుంది. మన ఆత్మీయ గృహము దానిలో "మచ్చలు" కలిగియుండవచ్చు.

యూదాలో, మచ్చలు అనగా "రహస్యముగా జొరబడి" క్రీస్తుని విసర్జించిన అబద్ధ బోధకులు (యూదా 4). ఇతర క్రొత్త నిబంధన ప్రకరణలు కూడ అబద్ధ బోధకులకు వ్యతిరేకముగా హెచ్చరిస్తాయి (మత్తయి 7:15-20; 1 తిమోతి 4:1, 2; 2 పేతురు 2:1; 1 యోహాను 4:1 చూడుము). మరియొక రకమైన "మచ్చ" సంఘ సభ్యులు బహిరంగముగా, ఇంకా గర్వముతో, చేరియున్న పాపము సంఘమునకు కళంకము తేగలదు. అలాంటి ఒక పరిస్థితి, ఎక్కడైతే సభ్యులలో ఒకరు లైంగిక అనైతికతలో బాహాటముగా జీవించుట కొరింథీ సంఘములో ఉన్నది. మిగిలిన సంఘము, ఆ సమస్యను బట్టి సిగ్గుపడి లేక దానిని పరిష్కరించుటకు చర్య తీసికోవడం బదులుగా, ఈ సభ్యునిపట్ల వారియొక్క విశాల హృదయమునకు మరియు అతని పాపమును బట్టి వారి ఓర్పుకు గర్వముగా కనబడ్డారు (1 కొరింథీ. 5). ఆ లైంగిక అనైతిక వ్యక్తి దేవుని గృహముపై ఒక మచ్చ.

3. *కుష్ఠు వంటిదేనితోనైనా దేవుని యొక్క "గృహము" అయిన సంఘము ప్రభావితం చెందినప్పుడు మనము ఏమి చేయాలి?* సంఘము మచ్చలతో ఎలా వ్యవహరించగలదు - వారు అబద్ధ సిద్ధాంతము బోధించు బోధకులా లేక అనైతిక జీవితాలను మొండిగా జీవిస్తున్న సభ్యులా?

మొదట, ఈ మచ్చలతో సోకియుండటం మనము నివారించాలి. లేవీయకాండము యొక్క వాక్యము బయలుపరచినంత వరకు, ఇశ్రాయేలీయులు వారి యిల్లు ఒక "కుష్ఠు పొడ" రాకుండ ఉండుటకు ఏమియు చేయలేకపోయారు. అయితే, క్రీస్తు సంఘము యొక్క సౌందర్యమునకు కళంకము రాకుండ ఉంచుటకు మనము కొన్ని పద్ధతులు పాటించవచ్చు.

అబద్ధ బోధ అనైతిక జీవనము యొక్క సమస్యలకు వ్యతిరేకముగా శ్రేష్ఠమైన రక్షణ సరియైన బోధ! మనము సభ్యులు "సత్యము తెలిసికొను" ఒక విధానములో బోధించవలసియున్నది (యోహాను 8:32) మరియు వారు దానిని వినినప్పుడు పొరపాట్లను గుర్తించగలిగి యుండాలి. అలాగే మనము మన జీవితాలకు దేవుని వాక్యము ఎలా అన్వయించబడుతుంది తద్వారా నీతివంతమైన జీవనం అనగా ఏమి కలిగియుంటుంది అనేది క్రైస్తవులు అర్థము చేసికొనునట్లు బోధించాలి. ఇంకా, మన సహోదరులకు క్రైస్తవ విలువలను అంతర్గీయంగా సహాయపడు బాధ్యత మనకున్నది (బహుశా నీతిగా యుండుట కొరకు కారణాలను అర్థము చేసికొనుటకు వారికి సహాయపడాలి) అందువలన అనైతిక యొక్క శోధనను వారు ఎదుర్కొని నిలబడగలరు.

రెండవది, అవి జరిగినప్పుడు మనము మచ్చలను మనము తప్పక గుర్తించాలి. ఒక అసహజముగా కనబడు గోడ పరీక్షించుటకు ఒక యాజకుడు పిలువబడినట్లు, అలాగే వింతైన బోధ లేక అవిధేయ జీవితం సంఘ పెద్దలు మరియు సభ్యుల దృష్టికి తేబడాలి. వక్రమైన బోధ లేక బహిరంగముగా పాప కార్యాలను విస్మరించుట వలన లాభము ఉండదు. అయినా, ఒక వ్యక్తి అది నాస్తికత్వం లేక అనైతికత కాదు అని ఆలోచించవచ్చు. అందువలన, తీర్పు ప్రకటించే ముందు వాస్తవాలను జాగ్రత్తగా పరిశీలించుట మనకు ప్రాముఖ్యము.

మూడవది, మనము ఆ జబ్బును నయము చేయుటకు ప్రయత్నించాలి. పాత

నిబంధనలో, ఒక యింటి నుండి "కుష్ఠు పొడ" తొలగించుటకు చర్య తీసికోవాలి. సంఘములో ఒక కళంకము జరిగినప్పుడు, ఒక క్రైస్తవ విధానంలో సమస్యను పరిష్కరించుటకు మనము ప్రయత్నించాలి. సమస్య సిద్ధాంతపరమైనదైన లేక నైతికమైన, పాపము చేసిన వ్యక్తి దగ్గరకు వెళ్లి అతనిని మారుమనస్సు పొందమని వేడుకొనమని మనకు చెప్పబడినది (మత్తయి 18:15-17; గలతీ. 6:1). నిజానికి, అతని వద్దకు మరల మరల వెళ్లి అతని మార్గములను మార్చుకొనమని మనము బతిమాలవచ్చు. మన నిరీక్షణ ఏదనగా అతడు దేవుని గృహముపై ఒక కళంకమునకు కారణమగు తన ప్రవర్తనను త్యజిస్తాడు. ఒకవేళ మనము విజయం సాధిస్తే, తిరిగివచ్చిన తప్పిపోయినవాడితో సంఘము కూడా ఆనందించగలదు!

నాలుగవది, ఒకవేళ చికిత్స సాధ్యము కాకపోతే, పాపములో కొనసాగుతున్న ఆ క్రైస్తవుని వేరుచేయడం అనేది ఏకైక ప్రత్యామ్నాయం. మరియొక మాటలలో, మనము అతనితో సహవాసం చేయడం మానివేయాలి (మత్తయి 18:17; 1 కొరింథీ. 5:9-13; 2 థెస్స. 3:14, 15). ఒక అబద్ధ బోధకుని విషయంలో, ఈ ఆఖరి మెట్టు అతని అబద్ధ బోధను ప్రకటించుటకు ఒక అవకాశం ఇవ్వకుండా తిరస్కరించుట చేత అతని ప్రభావమును హద్దులో ఉంచుటకు ప్రయత్నించుట చేరియుంటుంది. కొన్ని పరిస్థితులలో, క్రైస్తవులని చెప్పుకొంటారు గాని వారు నిజముగా క్రీస్తుకు శత్రువులు, అపొస్తలులు వారి లేఖలలో కొన్నిసార్లు వారి శత్రువులను అలాగే వారి స్నేహితులను కూడా ప్రస్తావించినట్లు వారి పేర్లను కూడ చెప్పడం అవసరం కావచ్చు (1 తిమోతి 1:20; 2 తిమోతి 1:15; 2:17, 18; ప్రకటన 2:6 చూడుము).

ఈ చర్యలు రెండు కారణాల కొరకు అత్యవసరం. అవి సంఘమును రక్షించుటకు చేయబడాలి. "ప్రేమ విందుల" పై "మెట్టలు" (యూదా 12; NRSV) వాటి వ్యాధిని ఒకవేళ మనము వాటిని వదిలివేస్తే మరింత ఎక్కువగా వ్యాపింపజేస్తాయి. ఒకవేళ మనము వారికి వారి ప్రవర్తన తప్పు అని బోధించకపోతే మొండి పాపులు ఇతరులను పాపము చేయుటకు ప్రభావితం చేస్తారు. తీసికొనిన ఈ చర్యలు పాపి యొక్క ఆత్మను రక్షించుట కూడ కలిగియుండాలి (1 కొరింథీ. 5:5; 2 థెస్స. 3:14, 15). మనము ఎవరినైనా అతని సహవాసము నుండి మనలను నిర్బంధించి లేక వేరుచేయడం చేత నిలిపివేసినప్పుడు, మన నిరీక్షణ ఏమిటంటే అతడు మన సహవాసమును కోల్పోయి మారుమనస్సు పొందుటకు కదిలింపబడి సంఘమునకు తిరిగివస్తాడు. మనము అసూయ లేక ద్వేషపూరిత లేక విరోధము అనే ఆత్మతో కాకుండా, ఒక ప్రేమయను ఆత్మతో అలాంటి చర్య తీసికోవాలి.

*ముగింపు.* "కుష్ఠు" (బూజు లేక తెగులు యొక్క వికారమైన పొడలు) వారు ఒకసారి కనానుకు ప్రవేశించిన తరువాత కొంతమంది ఇశ్రాయేలీయుల యిల్ల మీద కనబడతాయి, దేవుని యొక్క "గృహము" లో మచ్చలు రావచ్చు. దేవుడు సూచించిన విధముగా ఇశ్రాయేలీయులు వారి సమస్యతో వ్యవహరించినట్లుగానే, అలాగే మనము దేవుడు సూచించినట్లు క్రీస్తు యొక్క శిష్యుల మధ్యలో నాస్తికత్వము, అహంకారం, అనైతికత అదుపుచేయాలి. క్రొత్త నిబంధన ఈరోజు తప్పులు బోధించువారు లేక భక్తిహీనులపై భౌతిక శిక్ష వాడుటకు మనకు అధికారము ఇయ్యలేదు. అయితే, అది అధికారమిచ్చినది, మనము చేయవలసిన అవసరము ఉన్నది. ఇశ్రాయేలీయులకు ఒక

యింటిమీద కుష్ఠు ఒక తీవ్రమైన సమస్య యైనట్లు, దేవుని సంఘముపై కళంకములు తప్పక పరిష్కరించవలసిన తీవ్రమైన సమస్యలు.

---

సూచనలు

[1]"కుష్ఠు" యొక్క అర్థము గూర్చిన ఒక చర్చ కొరకు, 13 అధ్యాయమునకు పరిచయ వ్యాఖ్యలను చూడుము. [2]Ronald E. Clements, "Leviticus," in *The Broadman Bible Commentary*, vol. 2, *Leviticus-Ruth*, ed. Clifton J. Allen (Nashville: Broadman Press, 1970), 40. [3]ఈ ఆచారాలు పాపము లేక అపవిత్రత తొలగించుటకు రూపొందించబడిన ఇతరమైనవాటికి అనేక విషయాలు ఉమ్మడిగా ఉన్నాయి. ఉదాహరణకు, రెండు పక్షులు ప్రాయశ్చిత్త దినము యొక్క ఆచార భాగమైన రెండు మేకలను గుర్తుచేస్తాయి (లేవీ. 16). [4]హెబ్రీ వాక్యములో, "రక్తవర్ణ నూలు" కేవలం "రక్తవర్ణము." KJV "రక్తవర్ణము" ను అనువదిస్తుంది; ఇతర సంస్కరణలు ప్రకరణ మరింత అర్థమగుటకు "రక్తవర్ణము" నకు కొంత జతచేశారు. కొన్ని ఉదాహరణలు "రక్తవర్ణ వస్తువు" (RSV), "రక్తవర్ణ నూలు" (NIV), "రక్తవర్ణ పదార్థము" (NJB), మరియు "రక్తవర్ణ దారము" (REB). [5]"పారే నీరు" అనగా అక్షరాల "జీవ జలము." "పారే నీరు" ఒక కాలువ లేక ఒక నీటి బుగ్గ వంటి దాని నుండి రావాలి. [6]ఇతర వివరణలు సాధ్యము. ఉదాహరణకు, C. F. Keil, F. Delitzsch వధింపబడిన పక్షిని స్వస్థపరచబడిన కుష్ఠువాడు తప్పించుకొనిన మరనముగా చూశారు (లేక మరణించు నంత మంచిగా ఉండు స్థితి, కుష్ఠు వాడు జీవించినది మరియు అతడు తప్పించుకొనినది). ఇతర పక్షి గూర్చి, వారు వ్రాశారు, "బయటి దేశము లోనికి విడిచిపెట్టబడినది వ్యాఖ్యాతలందరి చేత పూర్వ కుష్ఠువాడు ఇప్పుడు నూతన ఉత్తేజ శక్తితో నింపబడి, అతని వ్యాధి యొక్క సంకెళ్ల నుండి విడిపింపబడి, అతని దేశస్థుల సహవాసమునకు స్వతంత్రంగా తిరిగి వెళ్ళవచ్చునను వాస్తవమును గుర్తుగా ప్రదర్శిస్తుంది" (C. F. Keil and F. Delitzsch, *The Pentateuch*, vol. 2, trans. James Martin, Biblical Commentary on the Old Testament [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1959], 385). [7]Roy Gane, *Leviticus, Numbers*, The NIV Application Commentary (Grand Rapids, Mich.: Zondervan, 2004), 247. [8]13 అధ్యాయములో ఉన్నట్లుగా, "శరీరము" అనే పదము (בָּשָׂר, *బసర్*) అనే హెబ్రీ పదముగా అనువదించబడినది దానికి అక్షరాల అర్థము "మాంసము." [9]R. K. Harrison, *Leviticus*, The Tyndale Old Testament Commentaries (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1980), 149. [10]John H. Hayes, "Leviticus," in *Harper's Bible Commentary*, ed. James L. Mays (San Francisco: Harper & Row, 1988), 170.

[11]"Ephah" and "log," in *Harper's Bible Dictionary*, ed. Paul J. Achtemeier (San Francisco: Harper & Row, 1985), 268, 572. [12]Harrison, 151. Gordon J. Wenham కొందరు అపరాధ పరిహారార్థబలి (లేక "పరిహారపు బలి") ఈ సందర్భములో అవసరము అని నమ్మారు ఎందుకంటె కుష్ఠువాడు అతని పాపము అతని కుష్ఠువ్యాదికి కారణమగుటకు సాధ్యమని, అయినా అతడు ఒక ప్రత్యేక విధానంలో పాపము చేయుచున్నట్లు తెలియకుండ అందువలన దేవుడు అతనికి ఆ జబ్బుతో బాధపెట్టునని ఆలోచించవచ్చు (5:14-6:7 చూడుము). అతడు, "ప్రత్యామ్నాయంగా, అతడు ఆ పరిహారపు బలి కావచ్చు, ప్రాథమిక పని ఏదనగా దేవునికి కోల్పోయినదానిని తిరిగి చెల్లించుట, ఈ సందర్భములో అన్ని అర్పణలు, దశమభాగాలు, ప్రథమ ఫలాలు, ఏవైతే అపవిత్రమైన మనుష్యుడు అతని అపవిత్రత సమయంలో చెల్లించలేకపోయాడో అవి అన్నియు తిరిగి చెల్లించుటకు సరియైనదని ఆలోచించబడినది" అని జతచేసాడు. (Gordon J. Wenham, *The Book of Leviticus*, The New International Commentary on the Old Testament [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans

Publishing Co., 1979], 210.) [13]అయితే, పేద వ్యక్తి కూడ ఒక గొర్రెను అపరాధ పరిహారార్థ బలిగా అర్పించుట స్పష్టము (14:21). బహుశ అపరాధ పరిహారార్థ బలికి తక్కువ ఖరీదైనది అనుమతించబడదు అనే దానికి కారణం ఆ అర్పణ యొక్క గుణము: అర్పణ చేయుచున్న వ్యక్తి చేసిన పొరపాటు కొరకు నష్టపరిహారం కొరకు ఇది ఉద్దేశించబడినది. ఒక పక్షి అతడు మందిరము నుండి నిషేధించబడియుండగా అర్పణలు తేలేని కుష్ఠువాని యొక్క వైఫల్యతను సరిచేయలేదు. [14]పాత నిబంధన అంతటిలోను ఇది ఎల్లప్పుడు కనబడు అంశము. దేవుడు సర్వశక్తియైన సమస్తము నెరిగిన మరియు ఈ విశ్వము యొక్క అధికారి. అందువలన, ఈ విశ్వములో మంచి - చెడు ఏమి జరిగిన, ఆయన దానికి బాధ్యుడని చెప్పబడుతుంది. ఒకవేళ దానికి వెంటనే ఆయన కారణం కాకపోతే, ఆయనే ఆఖరికి కారణం; ఎందుకనగా ఏదియు ఆయన అనుమతి లేకుండ జరుగదు. దేవుడు సృష్టించి అనుమతించిన మనిషి యొక్క ఉచిత నైతిక సామర్థ్యమును ఈ వాస్తవం స్పష్టముగా చేర్చును. [15]Clyde M. Woods ఒక యింటికి సోకిన "కుష్ఠు" "మానవ చర్మ అంటువ్యాధుల వలన ఒక ఇల్లు కలుషితము కాదు"; కాని, "ఇక్కడ క్రమబద్దీకరించబడిన విషయము" ఏదనగా "ఒక యింటి యొక్క ఒక పరిస్థితి అలాంటి వ్యాధి వలె కనబడినది" అని అతడు వాదించాడు. అతడు, "అలాంటి ఒక పరిస్థితి బూజు, తెగులు, చర్మవ్యాధి బొబ్బలు, లేక అటువంటివి వాటివలన ఉత్పన్నమైనది" అని జతచేశాడు. (Clyde M. Woods, *Leviticus-Numbers-Deuteronomy*, The Living Way Commentary on the Old Testament, vol. 2 [Shreveport, La.: Lambert Book House, 1974], 35.) [16]"మరల కనబడలేదు" అనగా అక్షరాల "స్వస్థపరచబడెను" (నుండి אָפָה, *రప*). NRSV అనువదిస్తుంది, "ఒకవేళ యాజకుడు వచ్చి చూచి, యిల్లు పూయించిన తరువాత వ్యాధి ఆ యింటిలో వ్యాపించకపోతే, యాజకుడు ఆ ఇల్లు పవిత్రమని వ్యాధి స్వస్థపరచబడెనని ప్రకటించాలి." [17]ఒక కుష్ఠు ఇంటిని ప్రక్షాళన చేయుటకు అనుసరించిన ఆచారాలు అర్పణ యొక్క బలిలో చేర్చబడలేదు, ఎందుకంటె అవి ఒక వ్యక్తి కుష్ఠు నుండి ప్రక్షాళన చేయబడినప్పుడు చేయబడతాయి. ఎందుకు? ఎందుకంటె ప్రక్షాళన చేయబడిన కుష్ఠువాని కొరకు దేవుని కటాక్షము కోరుటకు అర్పణలు అర్పించబడతాయి. ఇల్లు, పాపము లేక నీతికి సామర్థ్యములేనట్లు ఉండేది, దేవుని కటాక్షము కోరుటకు ఒక అర్పణ అర్పించుట అవసరం లేదు (లేక దాని పక్షమున ఒక బలి అర్పించబడి యుండేది). ఒక వ్యక్తిగా కన్నా ఒక వస్తువుగా ఉండి, అది దేవుని యొక్క దృష్టిలో నిలబడియుండుట ఒక అర్పణ చేత ప్రభావితం కాదు. [18]మరియొక చిత్రము ఏదనగా ఒకవేళ ఏదైనా "ఒక ఇంటి గోడలపై మలినమైన మరియు వికర్షణగా ప్రత్యక్షత ఉత్పన్నము చేస్తే" అలాంటి ఒక ప్రత్యక్షత "దానికదే ఆ ఇంటిని అపవిత్రము చేయుటకు సరిపోతుంది; ఏదైనా మలినము వికర్షణ నైతిక ఆత్మీయ అపవిత్రతను ప్రదర్శిస్తూ, మరియు అందువలన దానికదే చిహ్నముగా అపవిత్రం మరియు అపవిత్రత" (F. Meyrick, "Leviticus," in *The Pulpit Commentary*, vol. 2, *Leviticus, Numbers*, ed. H. D. M. Spence and Joseph S. Exell [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1950], 227). [19]మరియొక పదార్థము ఏదనగా ఒక పాట భవనము పునర్నిర్మించుటకు ముందు తొలగించవలసిన యింటి ముద్రలు ప్రధాన రంగు. ఒక భవనము నుండి ప్రధాన రంగును తొలగించుట కూడ ఒక చాల ఖరీదైన పద్ధతి. [20]అదే విధమైన సారాంశ ప్రకటనల కొరకు, 11:46, 47; 12:7; 14:32; 15:32, 33 చూడుము.